పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (ఆం.ప్ర)
MISSION FOR ELIMINATION OF POVERTY IN MUNICIPAL AREAS
Department of Municipal Administration & Urban Development, GoAP

నుండి,
శ్రీ.పి.చిన్న తాతయ్య
మిషన్ డైరెక్టర్,
మెప్మా, గుంటూరు.

వరకు,
అన్ని జిల్లాల పథక సంచాలకులుకు.

**సర్క్యులర్ నెంబర్. 235380/D1/IB/APTIDCO/HAL/2017-18, తేది: 16-03-2018.**

అమ్మా / అయ్యా,

విషయము: మెప్మా – పట్టణ ప్రాంతాలలో అర్హులైన పేదలకు శాశ్వత గృహ నిర్మాణ - లబ్దిదారులు గృహ ప్రవేశం నిమితము పాటించవలసిన జాగ్రత్తలు – గురుంచి

***

గౌరవ ఉప రాష్ట్రపతి భారత ప్రభుత్వం మాన్యులు శ్రీ. వెంకయ్యనాయుడు గారు మరియు గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ. నారా చంద్రబాబునాయుడు గారు తేది. 24.03.2018 నాడు ఆంధ్రప్రదేశ్ లోని నెల్లూరు నందు PMAY ఎన్టీఆర్ నగర్ పథకం క్రింద పట్టణ పేదలకు నిర్మించిన గృహాలను వారి అమృత హస్తాలతో ప్రారంభిస్తారు. అదే రోజు రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో నిర్మిస్తున్న అన్ని గృహాలను అదే ముహూర్తానికి సామూహిక ప్రారంభోత్సవాలను స్థానిక మంత్రులు మరియు ప్రజాప్రతినిధులతో ప్రారంభించేలా చర్యలు తీసుకొనుటకు ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేయుచున్నది. గౌరవ ప్రధాన కార్యదర్శి, పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ వారి ఆదేశాలు ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా ఒకే ముహూర్తాన జరుగు సామూహిక గృహప్రవేశాలు అన్నీ ఒకే పద్ధతిలో జరిగేలా తగు చర్యలు చేపట్టవలెనని ఆదేశించారు. ఇందుకు అన్నీ జిల్లాల మెప్మా పథక సంచాలకులు ఈ కార్యక్రమాలను దిగ్విజయముగా నిర్వహించమని కోరుకుంటూ, ఈ క్రింది తెలుపబడిన కొన్ని కార్యక్రమాలను నిర్వహిస్తే బాగుంటుంది అని సూచన చేస్తున్నాము.

- PMAY-ఎన్టీఆర్ నగర్ నిర్మాణ ప్రాంత అలంకరణ:
  - వీధులన్నీ రంగవల్లులతో (రంగు రంగు ముగ్గులతో) కళకళలాడుతూ ఉండాలి.
  - గృహప్రవేశం జరుగు ప్రతీ ఇంటికీ మామిడితోరణాలు, అరటిగెలలున్న అరటి మొక్కలను ద్వారబంధాలుగా కట్టాలి.
  - గృహప్రవేశం జరుగు ఇళ్ళవద్ద పూల తోరణాలు కట్టాలి

- ○ వీధులలో స్వాగత తోరణాలను కట్టాలి.
- ○ విద్యుత్తు దీపాలంకరణ చేయాలి.

- మేళతాళాలను ఏర్పాటుచేయాలి.
- లబ్దిదారులందరికి కిట్ (పసుపు కుంకుమ, నవధాన్యాలు, ఆకులు, వక్కలు, ఎండుకోబరి, ఎండు ఖర్జురం, అగరబతీలు, అరటిపండు మరియు పూవులు) అందచేయవలెను.
- పురోహితుడిని పిలిపించి గృహప్రవేశం జరుగు బ్లాక్ వద్ద హోమం/వాస్తు పూజ నిర్వహించవలెను.
- ఇతర మత పెద్దలను పిలిపించి వారిచే సర్వమత ప్రార్ధనలు ఉండేలా చేయించాలి.
- పట్టణ ప్రధాన కూడళ్ళలో మరియు ఎన్టీఆర్ నగర్ కి వెళ్ళు మార్గమధ్యంలో వివిధ బ్యానర్ మరియు ఫ్లెక్షిలను ఏర్పాటుచేయవలెను.
- సహపంక్తి భోజనాలను ఏర్పాటుచేయవలెను.
- లబ్దిదారులను యునిఫారం లో వచ్చేలా ప్రేరేపించాలి.
- సకుటుంబ సమేతంగా బంధుమిత్ర పరివారంతో లబ్దిదారులు వచ్చేలా చూడాలి.
- ప్రధానమంత్రి ఆవాస్ యోజన మరియు ఎన్టీఆర్ నగర్ విషయం పై విద్యార్ధులుకు మరియు స్వయం సహాయక సంఘ సభ్యులకు వ్యాసరాచనా పోటీలు నిర్వహించవలెను . పోటీలలో విజేతలైన వారికీ 24-03-2018 నాడు బహుమతి ప్రదానోత్సవం చేయవలెను.

కావున అన్నీ జిల్లాల పధక సంచాలకులు మీ సిబ్బందికి తగు సూచనలు, సలహాలు ఇచ్చి ఈ కార్యక్రమాన్ని పైన తెలుపబడిన ప్రణాళిక ప్రకారం జయప్రదం చేయవలసినదిగా ఆదేశించడమైనది.

16.3.2018

మిషన్ డైరెక్టర్,

మెప్మా, ఆ. ప్ర

నకలు గౌరవ ప్రధాన కార్యదర్శి, పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ వారికి సమాచారం నిమిత్తం

నకలు గౌరవ డైరెక్టర్, పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ వారికి సమాచారం నిమిత్తం

నకలు మేనేజీఇంగ్ డైరెక్టర్, ఆ.ప్ర. టిడ్కో, వారికీ తగు సమచారం నిమితం.

మరియు ఓ.ఎస్.డి, గౌరవనీయ పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మత్యులు గారికి.